



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 07 డిసెంబర్ 2025


### సిందోల్ లో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేక

## పార్టీ శ్రేణుల దారి ఎటు..?

- ఓటర్లతో పాటు తమ పార్టీ అధిష్టానాలకు పక్కదారి పట్టిస్తున్న నాయకులు
- కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుతో చీలికలు
- ఒక్క వర్గం ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు- మరో "సామాజిక "వర్గం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు
- ఇండిపెండెంట్ అభ్యర్థి బిఆర్ఎస్ ఓటర్ల వద్ద నేను మీ పార్టీ మద్దతుదారున్ని, కాంగ్రెస్ పార్టీ ఓటర్ల వద్ద మీ పార్టీ మద్దతు దారుణే అని ఓట్ల అభ్యర్థన



**రేగోడు మేజర్ న్యూస్:**

రేగోడు మండలంలోని సిందోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేక రెండు వర్గాలుగా చీలిపోయిన నాయకులు.. నాయకుల ధోరణితో అయోమయంలో పార్టీ శ్రేణులు.. ఓటర్లు, వివరాల్లోకి వెళ్తే మండలంలోని సిందోల్ గ్రామంలో వర్గ పోరుతో అధికార పార్టీకి సర్పంచ్ అభ్యర్థి కరువాయాడని పలువురి ఆరోపణలు ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ బరిలో తాజా మాజీ సర్పంచ్ భర్త ఈసారి ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గా బరిలో ఉండగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా మరో యువకుడు నామినేషన్ వేయడం జరిగింది. అయితే ఆ అభ్యర్థికి ఒక వర్గం సపోర్ట్ చేయడంతో అధికార పార్టీకి చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ కు పార్టీకి వినయ విధేయత గా ఉంటున్న ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతిస్తూ ఓటర్లను మభ్యపెడుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ మరో వర్గం ఇండిపెండెంట్ అభ్యర్థికి గెలిపించుకొని పార్టీలో చేర్పించుకుంటామని ఆ అభ్యర్థి తరపున ఓటర్లను మభ్యపెడుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అధికార పార్టీలో వర్గ పోరు ఇలాగానే కొనసాగితే ప్రతిపక్ష పార్టీకి మేలు జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇరువురు అభ్యర్థులు ఏ పార్టీకి చెందిన ఆ పార్టీ శ్రేణుల వద్ద అభ్యర్థులు, మేము మీ పార్టీ అభ్యర్థులమే అని ఓటర్లను బురడీ కొట్టిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థి లేక ఇండిపెండెంట్, అభ్యర్థికి అధికార పార్టీ ఒక వర్గం మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి

మిగతా 2 లో..

### ఎన్నికల నియమాలనీ...

## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే చర్యలు కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు శనివారం పాపన్నపేట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..జిల్లాలో మొదటి పేజ్ ఎలక్షన్ల కోసం నామినేషన్ పూర్తయ్యాయని, ఆయా గ్రామాల్లో క్యాంపియన్ నడుస్తుందన్నారు. మొదటి పేజ్ ఎన్నికల కోసం డిసెంబర్ 11 పోలింగ్ ఉన్నందున డిసెంబర్ 10 రోజున ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్కు చేరుకోవాలని ఆదేశించారు. మొదటి ఫేజ్ లో ఆరు మండలాలో సర్పంచి వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరగాలని తెలిపారు. మొదటి పేజ్ లో 14

మిగతా 2 లో..

### అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిది**

అవినీతి రహిత సమాజానికి అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేటు లోని తన చాంబర్లో అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి తీవ్రమైన నేరమని, ప్రజలు

మిగతా 2 లో..

### నెహ్రూ,గాంధీ పై బీజేపీ విష ప్రచారం అప్పాలి జగ్గారెడ్డి..

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




జవహర్ లాల్ నెహ్రూ మీద అబద్ధాలు చెప్పి చరిత్రను మార్చే కుట్రలు చేస్తున్న మోడీ చర్యలను తీవ్రంగా ఖండించిన సోనియా గాంధీ నెహ్రూ ఆలోచనలు...పరిపాలన...వారి భావాలను అనుసరించి పదేళ్ల యూపీఏ చైర్మన్ గా సోనియా గాంధీ... మన్మోహన్ సింగ్ తో పాలన చేయించడం జరిగింది స్వతంత్రం కంటే ముందు తిండి ధాన్యాలు లేవు నెహ్రూ ప్రధాని అయ్యాక ప్రజలు మూడు పూటలా భోజనం చేసేలా చేసి... 200 దేశాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థాయికి చేర్చిన ఘనత నెహ్రూ రాహుల్ గాంధీ తాత ముత్తాతలు.. ఇందిరా గాంధీ... రాజీవ్ గాంధీ.. సోనియా గాంధీలు దేశ ప్రజలే తన కుటుంబం గా పరిపాలించారు... అదీ వాళ్ళ చరిత్ర శ్రీరాముడి ఆలోచన..ఆదర్శాలకు అనుగుణంగా పరిపాలించిన చరిత్ర మహాత్మా గాంధీ..నెహ్రూ శ్రీరాముడి విగ్రహం ముందు పెట్టుకుని ఓట్లేసుకుని ప్రధాని అయిన చరిత్ర మోడీ దేశ ప్రజల్లో నెహ్రూ చరిత్ర కనపడకుండా చేసే కుట్ర డిల్లీ బీజేపీ చేస్తుందిదాన్ని తీవ్రంగా ఖండించిన సోనియా గాంధీ నాయకత్వం లో నిరంతరం సైనికులుగా పని చేస్తాం దేశ ప్రజలకు యాభై అరెండ్ల కాంగ్రెస్ పరిపాలనలో ఏం చేశామో వందల అభివృద్ధి పనులు మేం చెప్పగలం పదకొండేండ్లలో మోడీ ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా..? నెహ్రూ పరిపాలనలో అందించిన మంచి పనిని...

మిగతా 2 లో..

## ఎన్నికల నియమాలనీ...
# ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల ,ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయిన కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళి కొనసాగుతుందన్నారు.ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులు అందితే ఫ్లైయింగ్ స్కాడ్ టీములు దర్యాప్తు చేసి ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో ఎన్నికల నియమాలు పాటించి నిబంధన మేరకే ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో 100% ఓటింగ్ సాధించాలన్నారు. 100% ఓటింగ్ జరిగిన గ్రామపంచాయతీలను ఘనంగా సన్మానించి ,ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఓటింగ్ లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. డబ్బు ,మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామ ,వార్డు అభివృద్ధికి ఎవరైతే తోడ్పడేవారు ఉంటారో వారిని నిజమైన సర్పంచ్ గా ,వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఎన్నికల నియమావళికి విరుద్ధంగా డీజే సౌండ్ తో 200 మందితో ర్యాలీగా మద్దూర్ నామినేషన్ కేంద్రానికి వెళ్లిన సర్పంచ్ అభ్యర్థులు శనిగరం సత్యనారాయణ, ఇర్రి రాంరెడ్డి, లపై కేసులు నమోదైనట్లు ఎఫ్ ఎస్ టి ఇన్చార్జి మహమ్మద్ ముస్తక్ అన్వర్ శనివారం తెలిపారు. అదేవిధంగా దూల్మిట్ట మండలంలోని తోర్నాలలో సర్పంచ్ అభ్యర్థి చొప్పరి రాములు ఇంట్లో పలువురు మద్యం సేవిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. అలాగే మద్దూరు మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రం వద్ద కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు గుంపులుగా చేరి పోటాపోటీగా నినాదాలు చేస్తున్న సంఘటనలో ఇరు పార్టీలకు చెందిన సుమారు 40 మంది పై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నెహ్రూ,గాంధీ పై బీజేపీ విష ప్రచారం అప్పాలి జగ్గారెడ్డి..

(మొదటి పేజీ తరువాయి..)

మంచి అనే చెప్పే గుణం బీజేపీ కి లేకపోవడం దురదృష్టకరం గాంధీ భవన్ లో జగ్గారెడ్డి. గాంధీ కుటుంబం రాజకీయం చేయలేదు..కేవలం దేశానికి స్వతంత్ర%శీ% తేవడం టార్గెట్ గా పెట్టుకుని గాంధీ కుటుంబం పని చేసింది.దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని గాంధీ కుటుంబం శాంతి యుత పోరాటం చేసి స్వతంత్రం తెచ్చారు..స్వతంత్రం తీసుకు వచ్చింది గాంధీ ఇది చరిత్ర దిన్ని ఎవరు మార్చలేరు..అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే గాంధీ కుటుంబం మీద విమర్శలు చేస్తున్నారు..మోడీ ప్రధాని కావాలని ప్రధాని అయ్యారు..నెహ్రు ప్రధాని కావాలని స్వతంత్ర పోరాటం చేయలేదు..జనాలు నెహ్రు ప్రధానిగా ఉండాలని జనాలు కోరుకున్నారు..నెహ్రూ ప్రధాని అయిన తరువాత ప్రణాళిక బద్దంగా ఆర్థిక పురోగతికి ప్రధానం ఇచ్చేవారు..లౌకిక వాదం ను నెహ్రు విశ్వసించేవారు..నెహ్రూ త్యాగాలను మరిపించడానికి వారిపై బీజేపీ నేతలు చేడు ప్రచారం చేస్తున్నారు..రాహుల్ గాంధీ కుటుంబం పై కావాలని బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు.స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రధానిగా నెహ్రూ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారు..అప్పుడు ప్రజలు ఏక తీర్మానం తో నెహ్రు ను ప్రధానిగా ఉండాలని చెప్పారు.ఇప్పుడు రెండు పర్యాయాలు ఓటింగ్ మిషన్ లు తమంతట తాము ఓటు వేసుకున్నాయి..అందుకే బీజేపీ అధికారం లోకి వస్తుంది..స్వతంత్రం వచ్చిన రోజుల్లో దేశంలో ఆకలి చావులు లేకుండా చేసింది నెహ్రు.తాగు,సాగు నీరు ప్రజలకు అందించడం కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టు లు నిర్మించారు నెహ్రు .మహాత్మాగాంధీ,నెహ్రూ టార్గెట్ గా వారి పై విష ప్రచారం చేయాలని మొదటి నుండి ప్రయత్నం చేస్తున్నారు గాంధీ పై బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తుంటే బీజేపీ వారిపై జనాలు తిరగబడడంతో గాంధీ నీ పక్కకు పెట్టి ఇప్పుడు నెహ్రు గారిపై విష ప్రచారం చేస్తున్నారు.జనాల్లోకి బ్యాంక్ సేవలను తీసుకు వచ్చింది ఇందిరా గాంధీ.చరిత్ర ను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**మద్దూర్/మేజర్ న్యూస్.....**




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన వాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు అల్ధ రమేష్, పిట్టల నరేష్, నాయకులు పిడిశెట్టి రాజు, శ్రీకాంత్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మల్లన్న క్షేత్రానికి త్రిశక్తి పీఠం పీఠాధిపతులు రాక

**చేర్యాల:**

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలోని శ్రీ కాళీ,శ్రీ సరస్వతి, శ్రీలక్ష్మి అమ్మవార్లను శనివారం అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి దర్శించుకున్న పాత్రికేయులు, సామాజిక సేవకులు గణేష్ తివారి అనంతరం త్రిశక్తి పీఠం పీఠాధిపతులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి మరియు చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి రావాలని కోరగా సానుకూలంగా స్పందించిన డాక్టర్ ఆదిత్య పరాశ్రీ వారు త్వరలోనే కొమురవెల్లికి, చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయానికి ఆదిత్య పరాశ్రీ వారు రానున్నట్లు గణేష్ తివారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొమురవేల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చేర్యాల మండలకేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనం అనంతరం ఆదిత్య పరాశ్రీ స్వామి వారు భక్తులతో మాట్లాడుతారని తెలిపారు.

## ఖాత, సంతోష్ నగర్ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామ సర్పంచ్ పదవితో పాటు, ఏడు వార్డులకు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ పదవికి ఖాతా గ్రామానికి చెందిన పుల్లూరి రజిత, పుల్లూరి రేణుక, పుల్లూరి సోని నామినేషన్ వేశారు. వీరిలో పుల్లూరి రజిత, పుల్లూరి రేణుక తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పుల్లూరి సోని ఒక్కరే బరిలో మిగిలారు. దీంతో సోనీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది ఖాతా గ్రామ పంచాయతీలో మొత్తం ఎనిమిది వార్డులు ఉండగా వీటిలో ఏడు వార్డులలో నామినేషన్ సంహరణ అనంతరం ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే బరిలో మిగిలారు. దీంతో నల్ల మమత (1వవార్డు), ఆరేపల్లి మహేందర్(2వవార్డు),, వేముల శ్రీనివాస్(3వవార్డు), సోలిపురం సుజాత(4వ వార్డు), పోతిరెడ్డి తిరుపతి(5వ వార్డు), సందిటి రజిత( 6వ వార్డు), ఆరేపల్లి సురేశ్(8 వ వార్డు) వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడవ వార్డులో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం శివరాత్రి కనకవ్వ, శివరాత్రి కవిత పోటీలో ఉన్నారు. ఈ వార్డుకు ఈనెల 14 వ తేదీన ఎన్నిక జరుగుతుంది సిద్ధన్నపేటలో రెండు వార్డులు ఏకగ్రీవం సిద్ధన్నపేటలో రెండు వార్డుల ఎన్నిక ఏకగ్రీవం అయింది. పదవ వార్డులో ముత్యాల శోభ ఒక్కరే నామినేషన్ వేశారు. రెండవ వార్డులో బొల్లు రఘుపతితో పాటు, మహమ్మద్ ఇర్ఫాన్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి మహమ్మద్ ఇర్ఫాన్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో పదో వార్డు సభ్యునిగా బొల్లు రఘుపతి ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. మిగిలిన వార్డులలో ముఖాముఖి పోటీ నెలకొనగా సర్పంచ్ పదవికి అనరాజుల రోహిణి, ఆదిమూలం మైసయ్య, బండి ప్రశాంత్, బెదురు తిరుపతి, బెదురు మల్లేశం, సంగు పురేందర్ పోటీలో ఉన్నారు.సంతోష్ నగర్ సర్పంచి పదవి ఏకగ్రీవంనంగునూరు మండలం సంతోష్ నగర్ గ్రామ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయింది. సర్పంచి పదవికి బానోతు భాస్కర్, బానోతు సరోజన నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసే సమయానికి బానోతు భాస్కర్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో బానోతు సరోజన ఎన్నిక ఏకగ్రీవం అయింది. సంతోష్ నగర్ గ్రామపంచాయతీలో ఆరు వార్డులు ఉండగా మొదటి వార్డు సభ్యునిగా వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదు వార్డులకు ఈనెల 14వ తేదీన ఎన్నిక జరగనున్నది

## సిందోల్ లో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేక పార్టీ శ్రేణుల దారి ఎటు..?

(మొదటి పేజీ తరువాయి..)

మేలు జరిగే విధంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ధోరణి గతం లాగానే ఉంటుందా..? లేదా ఏ కొంతైనా మార్పు ఉంటుందా..! అని ఓటర్లు విశ్లేషించుకుంటున్నారు . మరిన్ని కథనాలతో ఓటర్ నాడీ ఏ విధంగా ఉంటుందో వచ్చే సంచికలో పాఠకులకు తెలుస్తుంది

## అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

ఎట్టి పరిస్థితుల్లోనూ లంచం ఇవ్వకూడదని అన్నారు. లంచం తీసుకోవడం నేరమని అన్నారు. ప్రజలు ధైర్యంగా అవినీతి పై నిలదీయాలని సూచించారు.ఎవరైనా అవినీతి ఘటనలను గమనించిన వెంటనే 1064 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. అవినీతి రహిత పాలనకు ప్రజల సహకారం అవసరమన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా సమాజంలో పారదర్శకతకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అవినీతి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులుడి.ఎస్.పి. కె. సుదర్శన్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్లం ఐలయ్య ముదిరాజ్ ఇండ్ల కనకయ్య ముదిరాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్న రాజి గాని మధు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కిషన్ బక్కని యాదగిరి నరేష్ మల్కి స్వామి ఇండ్ల రాములు గౌడు కొంతం కరుణాకర్ రాచకొండ కనకయ్య నాగులు సంపత్ రాచకొండ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో శుక్రవార రోజున మద్దూరి రామస్వామి అనే వ్యక్తి మృతి చెందగా .వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున గ్రామానికి చెందిన మడికొండ శ్రీనివాసరావు మృతుని కుటుంబీకులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలిపారు .అనంతరం తన వంతుగా కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు .



# గుంతపల్లిని ఆదర్శ గ్రామంగా నిలబెట్టిన అనంత్ రెడ్డి

## సామాజిక సేవకు కేరాఫ్ అడ్రస్‌గా ఎదిగిన నాయకుడు సర్పంచ్ బరిలో మళ్లీ ప్రజల ముందుకు




**కొండాపూర్ మేజర్ న్యూస్**

గుంతపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పడమటి అనంత్ రెడ్డి బరిలో నిలవడంతో గ్రామంలో ఎన్నికల హెూరు ఊపందుకుంది. మంచి పనులు నిరంతర సేవలతో ప్రజల్లో నిలిచిపోయిన ఆయన, ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు చీకటి చెత్తతో ఉన్న గుంతపల్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు అనంత్ రెడ్డి తల్లి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి గ్రామంలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉండేది. సీసీ రోడ్లేమీ లేవుడ్రైనేజీ వ్యవస్థ లేదు వీధిదీపాలు అల్పంగా మాత్రమే మౌలిక సదుపాయాల లేమి అలాంటి గుంతపల్లిని జాతీయస్థాయి గుర్తింపు పొందే గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత అనంత్ రెడ్డిదే. గ్రామమంతా ఐమాక్స్ స్ట్రైల్ లైటింగ్ ప్రతి వీధిలో సీసీ కెమెరాలు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు గ్రామానికి కొత్త రూపురేఖలు తెచ్చి మొత్తం ప్రాంతంలో ఆదర్శంగా నిలిపారు. సర్పంచ్ కాకముందే మొదలైన సేవా యజ్ఞం అనంత్ రెడ్డి సేవ అంటే పదేళ్ల కిందటే ప్రారంభమైంది. వృద్ధులకు చేతికర్రలు పంపిణీ రోడ్ల వెంట విశ్రాంతి కుర్చీలు ఏర్పాటు కరోనా సమయంలో కూరగాయల పంపిణీ పెళ్లిళ్లు, కుటుంబ వేడుకలకు ఆర్థిక సహాయం మరణి ంచిన కుటుంబాలకు ఓదార్పుఅంత్యక్రియల సహాయం రైతులకు మసాలా పంపిణీ స్కూల్ పిల్లలకు సైకిళ్లు ఉద్యోగాలు చేసుకునే యువతకు బైకులు పేద రైతులకు బర్రెల పంపిణీ గ్రామంలోని దేవాలయాల నిర్మాణం పునర్నిర్మాణం ప్రతి పండుగకు కోళ్లు మేకల పంపిణీ ఇలా గ్రామంలో ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం చేయడం అనంత్ రెడ్డి ప్రత్యేకత. గుంతపల్లి మాత్రమే కాదు మొత్తం మండలానికి సేవ కొండాపూర్ మండలంలోని పలు గ్రామాలలో కూడా ఈ సేవా కార్యక్రమాలు విస్తరించాయి. ఆయన సేవా ముద్ర గుంతపల్లిని జిల్లాస్థాయిలోనే ప్రత్యేకంగా నిలబెట్టింది. గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో వినిపించేలా పనిచేశారు ఇప్పటి ఎన్నికల్లో ప్రజల అసమాన మద్దతు సర్పంచ్ ఎన్నికల్లో మరోసారి బరిలో నిలిచిన అనంత్ రెడ్డికి గ్రామంలో అనూహ్య మద్దతు లభిస్తోంది. "ఏ కుటుంబం ఏం కోరుకున్నా అది తీర్చగల నాయకుడు అనంత్ రెడ్డి మాత్రమే" అని గ్రామస్తులు స్వయంగా చెబు తున్నారు. "మరోసారి అవకాశం ఇస్తే గుంతపల్లిని మరిచింత అభివృద్ధి చేస్తాను" పదవి లేనప్పటికీ ఎన్నో సేవా పనులు చేసిన అనంత్ రెడ్డి, మళ్లీ గెలిస్తే గ్రామంలోని ప్రతి వ్యక్తిప్రతి కుటుంబయిఎలాంటి అవసరం ఉన్నా వెంటనే అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా విస్తరించి గుంతపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. "అత్యధిక మెజారిటీతో గెలిపించాలి" గ్రామస్తుల నినాదంఈ ఎన్నికల్లో అనంత్ రెడ్డికి పట్టం కట్టి, గ్రామానికి ఆయన సేవలను మరింతగా విస్తరించే అవకాశమివ్వాలని గుంతపల్లి ప్రజలు ప్రకటిస్తున్నారు

# గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి



## అల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కోరారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో పలు సమస్యలు నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగిం చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుత ంద న్నారు. ఎంతోమంది చదువు కుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు. రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటు పడతానన్నారు. గ్రామంలో అవసర మైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీకి సొంతభవనం, ఎస్సీ,బీసీ కమ్యూనిటీ భవనాల మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని కోరారు

## నేడు భేల్ పద్మశాలి సమ్మేళనం

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్** రామచంద్రాపురంలోని భేల్ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టౌన్షిప్ లోని ఇంటర్నేషనల్ క్లబ్ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పద్మశాలి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం చీఫ్ పాట్రాన్ సోమదాస్, అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వీణానారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ భేల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కుల బాంధవుల కుటుంబ సభ్యులతో కలిసి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, వివాహ పరిచయ వేదిక, వనభోజనాలు మరియు నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేటర్లు మరియు సంఘ ప్రముఖులు ఈ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన పద్మశాలి కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్సీ హాస్టల్ లో శనివారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాయికోడ్ గ్రామంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం యందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సేవలను కొనియాడుతూ తన ఆశయాలను ముందుకు కొనసాగించాలని కోరుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు తప్పని సరిగా అవగాహన కలిగి ఉండాలి

**హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్**



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సైబర్ నేరాలు పట్ల అవగాహన తప్పని సరిగా కలిగి ఉండాలని హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ అన్నారు. సైబర్ జాగృక్తా దివాస్ సంద్భంగా శనివారం నాడు మండలంలోని మామిడ్గి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుజిత్ పాల్గొని పలు సూచనలు, సలహాలు చేసి మాట్లాడారు. రోజు రోజు కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాగే లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా మొదటగా ఎవరు కూడా వారి డబ్బులను ఊరకనే ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలన్నారు. ముఖ్యంగా వీటన్నింటిపై అవగాహన చాలా అవసరమన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులకు గమనించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి, 1930కి కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వీడియోలు, ఫార్వర్డ్ మెసేజ్లు నమ్మొద్దు

**జిన్నారం మేజర్ న్యూస్:**

ట్రాఫిక్ చలాన్ల మాఫీపై జరుగుతున్న ప్రచారాన్ని జిన్నారం ఎస్సై హనుమంతు ఖండించారు. వంద శాతం ట్రాఫిక్ చలాన్ల మాఫీ ప్రచారం అయన అవాస్తవమన్నారు. సోషల్ మీడియా వీడియోలు, ఫార్వర్డ్ మెసేజ్లు నమ్మవద్దని కోరారు. ట్రాఫిక్ చలాన్ల మాఫీపై పోలీసులు, లోక్ అదాలత్ ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని ఎస్సై స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ప్రోత్సహించొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు.

# అశీర్వాదించండి... అభివృద్ధి చేస్తా. సర్పంచ్ అభ్యర్థి బిరదర్ అనురాధ సంగమేశ్వర్ పాటిల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి ఉంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బిరదర్ అనురాధ సంగమేశ్వర్ పాటిల్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు రాయికోడ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు. గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని హామీచ్చారు.




# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి

## ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా






**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకన అభ్యసన పద్ధతులను జిల్లా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం పరిశీలించారు. శనివారం జిన్నారం మండలంలోని కొడకంచి, మాదారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ నైపుణ్య పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... మూడవ తరగతి పూర్తయ్యేసరికి ప్రతి విద్యార్థికి అర్థం చేసుకొని చదవడం రాయడం తో పాటు గణిత నైపుణ్యాలను నేర్చుకొని ఉండాలని ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జాతీయ విద్యా విధానం మేరకు విద్యార్థుల భవిష్యత్తు అభ్యాసనానికి ఈ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించేలా వారికి అవసరమైన ప్రోత్సాహాన్నిస్తూ చదువును ఆసక్తికరంగా మార్చాలని అధికారుల బృందం ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ ప్రక్రియ తీరుపై విద్యార్థులను రాయించి, చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గంలోనే దేశ పురోగతి...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ నాయకుల తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నామని తెలిపారు. ాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ చేసిన సమానత్వ పోరాటాన్ని ఆయన ప్రస్తావించారు. విద్య అవకాశ సమానత్వం బౌద్ధ విలువలపై ఆయన బోధనలు నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడి ముందుకు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరు సంకల్పంతో ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ వార్షికోత్సవ గోడపత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట రేణుక ఎల్లమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవ గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఉత్సవాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. 15వ తేదీన ఉత్సవాలు ప్రారంభమవుతాయని 16వ తేదీన అమ్మవారికి వడి బియ్యం బోనాల సమర్పణ వంటి ప్రత్యేక కార్యక్రమాలను వార్షికోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆరే కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికీ పూల మాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడే విశ్వనాథం, గొంగుళూరి ప్రభు, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, శరత్ చంద్ర, ప్రేమ్ కుమార్, రవి, వెంకన్న,చిరు యువ సైన్యం మణి, లాజర్, వాజీద్,దిలీప్, నవీన్,చంటి, నాగరాజ్, జీవన్,ఎల్లేష్, భరత్, లడ్డు ,నరేష్, శ్రీను, వినోద్, సన్నీ,సుమన్,నందు, టోనీ, అడ్డు ,శశి, మతీన్, శివ, రాహుల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర సమతా సైనిక్ గల నాయకులు అంబదాస్, యువజన వికాసమితి ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ లు యువకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు రాజు, సంపత్, ఆంజనేయులు, సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు..!

## అవకాశం ఇవ్వండి.. అందరివాడిగా ఉంటా..!

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్




**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

గత 25 సంవత్సరాల నుండి తమ కుటుంబం నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలపై దృష్టి సారించి పరిష్కారమే లక్ష్యంగా తమ తండ్రి గంగారం పెంటారెడ్డి పని చేశారని, తమ తండ్రి పెంటారెడ్డి 2003లో గ్రామ సర్పంచ్ గా పోటి సమీప అభ్యర్థి పై సమానం ఒట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారులు చిత్తు, బొత్తు (బోమ్మ బోరుసు) (పేర్లు రాసి చిట్టి లు) వేయడంతో ఒటమి చెందారు. అప్పటినుండి వెనకడుగు వేయకుండా గ్రామస్థులతో కలిసి గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేశారు. ఇదిలావుంటే తమ కొడుకు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంగారం గోవర్ధన్ రెడ్డి పోటిలో ఉన్నారని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి అవకాశం కల్పించాలని కోరారు. మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా గ్రామానికి పేరు పఖ్యాతలు తీసుకవస్తానని వివరించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాయిపల్లి (డి) గ్రామాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో ఉందని, గ్రామంలో మురికి కాలువలు, సిసి రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆవకాశం కల్పించి సర్పంచ్ గా అశీర్వాదించాలని గోవర్ధన్ రెడ్డి గ్రామస్థులను కోరారు. గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి హమీచా

# శివన్న గూడెం అభివృద్ధికి వినోద్ నాయక్ అంకితభావం

## రెండోసారి ఎన్నికల బరిలో ప్రజా మద్దతుతో గెలుపు దిశగా అడుగులు




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల చివరిబెంగలో ఉన్న శివన్న గూడెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల జోరు మొదలైంది. గ్రామ అభివృద్ధికి శ్రమించిన నాయకుడిగా పేరు తెచ్చుకున్న వినోద్ నాయక్ మరోసారి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచి ప్రచారాన్ని వేగవంతం చేశారు.గ్రామ పంచాయతీ ఏర్పాటుతో మొదలైన అభివృద్ధి ప్రయాణంటిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పంచాయతీగా ఏర్పడిన శివన్న గూడెం గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్‌గా వినోద్ నాయక్ నానమ్మ ఎన్నికవడం విశేషం. ఉద్యమ కాలంలోనే చురుకుగా ముందుండి పని చేసి, టిఆర్ఎస్‌లో ఎస్టీ వర్గం నుండి బలమైన నాయకుడిగా ఎదిగిన వినోద్ నాయక్, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి పునాది వేశారు.డ్రైనేజీ సీసీ రోడ్లు త్రాగునీరు పూర్తి చేసిన కీలక పనులు మొదటి సర్పంచ్ టర్మ్‌లో గ్రామ ప్రజలకు అవసరమైన ప్రధాన సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తెచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణం గ్రామ వ్యాప్తంగా డ్రైనేజీ లైన్‌లు త్రాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించడం పచ్చదనం పెంచుతూ శివన్న గూడెంను హరిత గ్రామంగా అభివృద్ధి చేయడం ఈ పనులతో గ్రామానికి కొత్త రూపురేఖలు తీసుకొచ్చినట్లు ప్రజల అభిప్రాయం.

ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం

గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైనా, ఎలాంటి అత్యవసరం వచ్చినా, స్వంత వాహనంతో ఆసుపత్రికి తీసుకెళ్లి సహాయం చేయడాన్ని వినోద్ నాయక్ అలవాటుగా మార్చుకున్నారు.సామాజిక సేవ పట్ల అనురక్తి, ప్రజల పట్ల అంకితభావమే ఆయనకు విస్తృత ఆదరణను తెచ్చాయి.

యువతలో విపరీతమైన క్రేజ్ ఆధ్యాత్మిక కార్యకలాపాలకు సహకారం గ్రామంలో యువత వినోద్ నాయక్‌ను విశేషంగా ఆదరిస్తోంది.

దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సాయం చేసి గ్రామంలో సంప్రదాయాలకు గౌరవం చేకూర్చారు.

యువత భాగస్వామ్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని సజీవంగా నిలబెట్టారు.

రెండోసారి బరిలో ప్రజల్లో గెలుపు వాతావరణం

గ్రామం జనరల్ స్థానంగా మారిన ఈసారి మరొకసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ముందుకొచ్చిన వినోద్ నాయక్‌కు ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది.

గ్రామస్తులు, ముఖ్యంగా యువత, ఆయనకు బలమైన మద్దతు ప్రకటిస్తున్నారు. “అండర్ డ్రైనేజ్ ఐమాక్స్ లైట్లు ఉద్యోగాలు అందుబాటులోకి” గెలిపిస్తే గ్రామాన్ని మరో మెట్టుపైకి తీసుకెళ్లే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వినోద్ నాయక్ తెలిపారు.పూర్తి స్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ గ్రామమంతా ఐమాక్స్ లైటింగ్ యువత కోసం ఉద్యోగావకాశాల కల్పన మహిళల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక శివన్న గూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యం“గ్రామస్తుల ప్రేమే నా బలం. మరోసారి అవకాశం ఇస్తే మరింత వేగంగా పనిచేస్తాను” అని వినోద్ నాయక్ కోరుతున్నారు.

## నామినేషన్ ఉపసంహరణ సందర్భమున, జనంతో నిండిన, రైతు వేదిక.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలో రైతు వేదిక యందు రెండవ విడత ఎన్నికలలో భాగంగా 06 -12- 25 నాడు నామినేషన్ ఉపసంహరణ కార్యక్రమం జరిగినది. 22 గ్రామపంచాయతీలలో లక్కేనాయక్ తాండ నాలుగో వార్డు ఏకగ్రీవంగా పాల్యసేవ నాయక్ ఎన్నికైనారు. పల్వట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి ఇద్దరు ముగ్గురు వ్యక్తులు బరిలో ఉన్నారు. వార్డు మెంబర్లు కూడా అదే పరిస్థితిలో ఉన్నది. నీవా నేనా అన్నట్లు, అభ్యర్థులు పోటాపోటీలో ఉన్నారు. బిజెపి కూడా 6 నుండి 8 గ్రామ పంచాయతీలో పోటీలో ఉన్నది.

## ఘనంగా సామాజిక సమరసత దినోత్సవం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సదాశివపేట నగర శాఖ ఆధ్వర్యంలో డా.,బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి ఉజ్వల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సదాశివపేట నగర కార్యదర్శి పట్లోల్ల కృష్ణ, సంయుక్త కార్యదర్శి శివ , కార్యకర్తలు సందీప్, కోహీర్ శ్రీనివాస్, ముఖ్యమైన కార్యకర్తలు మరియు కళాశాల అధ్యక్షుడు పాల్గొనడం జరిగింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఆడెల్లీ రవీందర్.



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను నగరంలో లోని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవీందర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా రాజకీయాలపై విస్తృతంగ పోరాడుతున్న అని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.మోథి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ లు అని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన, రాణి మహిపాల్ రెడ్డి.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని పల్వట్ల గ్రామపంచాయతీ మహిళా జనరల్ కావడం చేత, ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచినారు 06- 12- 25 శనివారం నాడు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. నేల కంటి రాణి మైహిపాల్ రెడ్డి ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించినారు .రాణి మైహిపాల్ రెడ్డి మాట్లాడుతూ! గ్రామ పెద్దలందరూ కలసి తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు. సహకరించినమంత్రి దామోదర రాజనర్సింహగారికికృతజ్ఞతలు తెలిపినారు. వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్ సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

## మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ. మల్లికార్జున గౌడ్.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

అంబేద్కర్ స్ఫూర్తిని నేటి తరం యువత, విద్యార్థులు కొనసాగించాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ . మల్లికార్జున గౌడ్ సూచించారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సదర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ. మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి, దిక్సూచి మార్గదర్శి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వంజరి.జయరాజ్ ఆర్కే శ్రీనివాస్,మాయ మల్లేశం, నాయకులు ఏనుగుల. రాజు, మోచి. కిషన్, కందేల. సాయిలు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి నామినేషన్ కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నామినేషన్ ఉపసంహరణఏ విధంగా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకొని ఆర్వోలకు పలు సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిని కుమారి ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఇంచార్జ్ ఎంపిఓ వెంకట నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, వినయ్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ లో విద్యుత్ అధికారుల ప్రజా బాట

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో శనివారం విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టారు ట్రాన్స్ ఫార్మర్ దగ్గర పొదలను ఆయన తొలగించి పరిసరాలను శు భ్రపరిచారు, ఈ సందర్భంగా డివిజన్ అధికారి విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశీలించినందుకు సిఎం ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ప్రజా బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు సహదేవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నిభంధనలు పాటించాలి.

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**




గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నిభంధనలు పాటించాలని మండల ఎన్నికల ప్రత్యేక అధికారి తుకారాం అన్నారు. శనివారం స్థానిక రైతువేదికలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలను తప్పకుండా అందజేయాలని, వాహనాల ప్రచారానికి అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. నిభంధనలకు విరుద్ధంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ షాకీర్అలీ తదితరులున్నారు.

## పెద్ద శంకరంపేట్ లో అంబేద్కర్ వర్ధంతి..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేటలోని అంబేద్కర్ చౌక్ వద్ద దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి జరుపుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య.. అనంతరావు శ్రీశైలం. కిష్టయ్య సాయిలు మహేష్ రమేష్ చంద్రయ్య బీతయ్య తదితరులు పాల్గొన్నారు..



## సర్పంచ్ వార్డు అభ్యర్థుల గుర్తులు ఖరారు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సర్పంచ్ వార్డు మెంబర్లకు సంబంధించి గుర్తులను అధికారులు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పత్రాలను ఎంపీడీవో కార్యాలయ గోడకు అతికించారు. సర్పంచ్ వార్డు మెంబర్ బరిలో ఉన్న అభ్యర్థులు వారికి వచ్చిన గుర్తులను చూసుకుని ఓటర్లను ఏ విధంగా ఆకర్షించాలో అని పలు అంచనాలు వేసుకుంటూ వారి వారి గ్రామంలోకి వెళ్లిపోయారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్ మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల నిండి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్, జీడి రామ గౌడ్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్, బ్యాగరి చంద్రం, సందీప్,ఎల్లం, బాలరాజ్, సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన గురుస్వామి బుర్ర సంతోష్ గౌడ్ స్వగృహంలోఅయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని పురహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ,గురు స్వాములు భీమ్ ఎర్రగౌడ్,ల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి కి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు చేపట్టి అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనల మధ్య స్వామియే అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలతో ఆ హరిహర పుత్రునికి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఆటపాటల మధ్య అన్నదాన ప్రసాదానికి స్వామివారికి నైవేద్యంగా ప్రసాదించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోగురు స్వాములు రంజిత్ గౌడ్, దేశెట్టి సిద్ధ రాములు,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,సంతోష్ గౌడ్,కొండల్ రెడ్డి,నరేష్ గౌడ్, అరవింద్ గౌడ్, నిజాంపేట నందగోకుల్ నస్కల్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయంలో ఘనంగా ఫ్లవర్స్ డే




**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణం లోని మంజీర విద్యాలయంలో శనివారం నాడు ఫ్లవర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పూలను తెచ్చి అలంకరించారు. అలాగే పేపర్ తో వివిధ రకాల పూల ఆకృతులను తయారు చేశారు. పూలు పూలతో చేసే పండుగలు గురించి, అలాగే మన నిజ జీవితంలో భాగమైన పూల గురించి కరెస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కగా . పువ్వులు మొదట 150 మిలియన్ సంవత్సరాల క్రితం జురాసిక్ లో ఉద్భవించాయి . పువ్వులను అలంకరణకు ఔషధాలకు ,ఆహారంకు, పరిమళ ద్రవ్యాలకు, వివిధ రకాలుగా ఉపయోగించడం జరుగుతుంది. అనుభూతులను, సందేశాలను పంచుతాయి. వాటి రంగులు పరిమళాలు మనసుకి ఆనందాన్ని ఇస్తాయి .మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని రంగుల మాయం చేస్తాయి .ప్రతి పువ్వుకి ఒక గుర్తుంటుంది. గులాబీ ప్రేమకు చిహ్నం, తామర పవిత్రతకు చిహ్నం ,మల్లె శాంతికి చిహ్నం ,మన భావాలను మాటలు లేకుండా వ్యక్తపరుస్తాయి .మన సంస్కృతిలో పూజలతో పూలకు చాలా ప్రాముఖ్యత దేవుడికి పూవుల సమర్పించడం ద్వారా భక్తిని ,శాంతిని పొందుతామని నమ్ముతాము. ఇదే కాకుండా పూలు మొక్కలకు పునరుత్పత్తికి అవసరం. మన పర్యావరణాన్ని సుసంపన్నం చేస్తాయి. గాలిని శు ద్ధి చేస్తాయి జీవ వైవిద్యాన్ని పెంచుతాయి మనం ప్రకృతిని ప్రేమించాలి, పువ్వులను కాపాడుకోవాలి ,చెట్లను నాటాలి, తోటలను పెంచాలి. పువ్వులను పూజించే సంస్కృతి మనది బతుకమ్మ పండుగ అప్పుడు రకరకాల రంగురంగుల పువ్వులతో స్త్రీలు బతుకమ్మలాగా పేర్చి వాటిని ఆరాధించి చెరువులో వేయడం జరుగుతుంది. పువ్వులను గౌరవించాలి అలాగే మన రాష్ట్ర పుష్పం తంగేడు, తంగేడు పువ్వుతో ఎన్నో ఆయుర్వేద మందులకు ఉపయోగించడం జరుగుతుంది. పుష్పం శ్రేయస్సుకు సంపదకు మరియు అదృష్టానికి ప్రతీకగా ఉపయోగించడం జరుగుతుంది కాబట్టి చెట్లను పువ్వులను గౌరవించాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. పువ్వుకి మనసు ఉంటుందని పువ్వుని చెట్టు నుంచి పేరు చేస్తే తల్లి నుండి పిల్లను వేరు చేస్తే ఏ విధంగా బాధ పడతాయో ఆ విధంగానే పువ్వుకి హృదయం ఉంటుందని కరుణశ్రీ చెప్పినటువంటి పుష్ప విలాపం పాఠాన్ని గుర్తు చేసి మరీ చెప్పడం జరిగింది .విద్యార్థులకు ప్రకృతి పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి ప్రిన్సిపాల్ సురేష్ మౌనిక భావన శ్రీనిత అనిల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు






# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం:

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు.పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట పట్టణంలో దళిత సంఘాలు మరియు రాజకీయ నాయకులు సమక్షంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి జరపడం జరిగింది మహనీయుడు ఈ దేశానికి భారత రాజ్యాంగం అందించిన మహనీయుడు అతని మరణాన్ని స్మరించుకొని అంబేద్కర్ విగ్రహం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదిగ దళిత సంఘాల నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడు మిద్దె శాంతి కుమార్ ఎంఆర్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మల్యాల కిషన్ మాదిగ ఏలియా సాయిబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బహుజన మిత్రులు....

**అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్**

అక్బర్‌పేట భూంపల్లి మండలంభూంపల్లి గ్రామంలోని చింతలశంకర్, పున్యమైన కనకయ్య, గత కొన్ని రోజులక్రితం అకస్మాత్తుగా చనిపోయారు. విషయం తెలుసుకున్న బహజన మిత్రుల అద్వర్యంలో వారి కుటుంబాలను పరామర్శించి, చేయతగా 50 కేజీల చొప్పున బియ్యాన్ని అందిచారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి బహుజన మిత్రులు, మృతుల యొక్కవారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సైదాపూర్ సర్పంచ్ బరిలో రాధికా రామ గౌడ్

## గ్రామ అభివృద్ధికి ప్రతీకగా ఎదిగిన కుటుంబం ప్రజల్లో ఆదరణ పెంచుతున్న ప్రచారం




**కొండాపూర్ మేజర్ న్యూస్**

సైదాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి చింతకుంట రాధికా రామ గౌడ్ బరిలో నిలిచినప్పటి నుంచి గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది. కుటుంబం తరతరాలుగా గ్రామం కోసం చేసిన సేవలను ప్రజలు గుర్తుచేసుకుంటూ, రాధిక రామా గౌడ్ ప్రచారానికి విశేష స్పందన చూపుతున్నారు. ఉద్యమాల నుంచి అభివృద్ధి దాకా రామా గౌడ్ కుటుంబం సేవలు రాధికా రామా గౌడ్ కుటుంబం గతంలో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నది. అప్పటి నుంచి నేటి వరకు సైదాపూర్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో అనేకాభివృద్ధి పథకాలు సాకారం చేయడంలో రామా గౌడ్ కీలక పాత్ర పోషించారు. మాజీ సర్పంచ్‌గా రామా గౌడ్ చేసిన అభివృద్ధి పనులు సర్పంచ్‌గా ఉన్న సమయంలో రామా గౌడ్ గ్రామంలో పలు కీలక సమస్యలను పరిష్కరించారు. ప్రధాన రోడ్లపై సీసీ రోడ్లు గ్రామవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం రైతుల సమస్యలకు వెంటనే స్పందన, వ్యవసాయానికి నిరంతర సహకారం గ్రామ ప్రజలు ఏ పని వచ్చినా ముందుండి చూసుకునే నాయకుడిగా రామా గౌడ్ పేరు తెచ్చుకున్నారు. యువత మహిళలు రైతుల కోసం సేవా కార్యక్రమాలు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం రాధికా రామా గౌడ్ దంపతుల ప్రత్యేకతగా గ్రామస్తులు చెబుతున్నారు. యువతకు క్రీడా సామగ్రి, ఉద్యోగ మార్గదర్శక శిబిరాలు మహిళా సంఘాలకు సహకారం రైతులకు సమయానుకూల సలహాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు ఈ సేవల వల్ల గ్రామంలో వీరి కుటుంబానికి విశేష ప్రజాదరణ లభించింది. గెలిపిస్తే ఐమాక్స్ లైట్లు అండర్‌డ్రైనేజ్ ఉద్యోగావకాశాలు సర్పంచ్‌గా గెలిస్తే మరింత అభివృద్ధి చేపడతామని రాధికా రామా గౌడ్ ప్రకటించారు. గ్రామంలో ఐమాక్స్ లైట్ల ఏర్పాటుఅండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ యువత కోసం స్థానిక ఉద్యోగ అవకాశాల ఏర్పాటు గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు గ్రామ అభివృద్ధికి నూతన దిశగా ప్రయాణిస్తామని ఆమె హామీ ఇచ్చారు రామా గౌడ్ కుటుంబం చేసిన సేవలతో ప్రజల్లో విశ్వాసం పెరిగింది ఏ కార్యక్రమం జరిగినా తన సొంత ఖర్చుతో సహాయం చేస్తూ వచ్చే రామా గౌడ్ పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని గ్రామస్తులు అంటున్నారు. "ఈసారి రాధికా రామా గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి" అన్న భావన గ్రామంలో స్పష్టంగా కనిపిస్తోంది. "మరింత చేరువై మరింత సేవ చేసే అవకాశం ఇవ్వండి" రాధికా రామా గౌడ్ సర్పంచ్‌గా అవకాశమిస్తే గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకుని మరింత సేవ చేయడమే తన లక్ష్యమని రాధికా రామా గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

**తూప్రాన్ మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పడాలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల నిండి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో గండి మల్లేష్ యాదవ్, మట్టల ఆంజనేయులు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కానుకుంట నాగేశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ పట్టణ కేంద్రం లోని వెస్లీ ఉన్నత పాఠశాలలో 4,5 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని చక్కని ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. "వ్యర్థ పదార్థాల నిర్వహణ... ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం" అనే అంశంపై బి.మహతి ( తొమ్మిదవ తరగతి) తయారు చేసిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. అలాగే ..." ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ" అనే అంశంపై జరిగిన చర్చా సమూహం (సెమినార్) లో నిర్మాణాత్మక చర్చ ద్వారా పి.చిన్మయి ( తొమ్మిదవ తరగతి) జిల్లా స్థాయి తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్. ఉష , డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త,భరత్,మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఎస్ టి పి మాకొద్దు అంటూ నిరసన ర్యాలీ....

## ప్లకార్డులు పట్టుకొని ఎస్టిపికీ నో...అన్న కాలనీ ప్రజలు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్పూర్ పరిధిలోని పెద్ద చెరువు సమీపంలోని సర్వే నంబర్ 196 లో ఏర్పాటు చేస్తున్న ఎస్టీపి ప్లాంటును వెనక్కి పంపాలి అంటూ శనివారం శ్రీనిధి కాలనీవాసులు ప్లకార్డ్లు పట్టుకొని వీధుల్లో తిరుగుతూ ఎస్టిపి ప్లాంటు మాకు వద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... నివాస ప్రాంతంలో ఎస్టిపి ప్లాంటు ఏర్పాటు చేస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఉన్నారు. ప్లాంట్ వల్ల దుర్వాసన దోమల పెరుగుదల కాలుష్యం పెరిగి జీవన విధానంపై ప్రభావం పడుతుంది అని కాలనీవాసులు తెలిపారు. ఎస్ టి పి నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి అంటూ నిరసనలు చేపట్టాం అని తెలిపారు. కాలనీ మధ్యలో కాకుండా జనాభాకు దూర ప్రాంతంలో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు అధికారులు వేడుకున్నారు. త్వరలో పెద్ద ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రమేష్ విష్ణు వెంకట్ సుమన్ శ్రీనివాస్ శరత్ సుబ్బు రామ్మోహన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి...

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ ఉత్తలూరు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందివ్వడం జరిగిందని.. రేషన్ కార్డులతో పాటు ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. జూకల్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన దాదాపు 30 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు. నారా గౌడ్. సురేందర్ రెడ్డి. ఆయా గ్రామాల్లో కలర్స్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

